మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

## మార్కెట్లో అల్లకల్లోలం




స్టాక్ మార్కెట్లలో వాణిజ్య యుద్ధం భయాలు
ఒక్కరోజే రూ.9 లక్షల కోట్లకుపైగా సంపద ఆవిరి › 8

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 1.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 265 ॥ వెల (Price) రూ.6.50 | విదియ

శనివారం, సూర్యోదయం: 6-34, సూర్యాస్తమయం: 6-22. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 12-09 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర ఉదయం 11-23 వరకు. వర్జ్యం: రాత్రి 8-01 నుంచి రాత్రి 9-27 వరకు. రాహుకాలం: ఉదయం 9-31 నుంచి ఉదయం 11-00 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-35 నుంచి ఉదయం 8-09 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-39 నుంచి మర్నాడు ఉదయం 6-06 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

# మట్టిదిబ్బల కింద కూలిన బతుకులు


జీపీఆర్ ద్వారా స్పాట్‌ను గుర్తిస్తున్న సిబ్బంది


టీబీఎం మిషన్‌ను కట్టర్ ద్వారా కట్ చేస్తున్న సిబ్బంది

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో మరణ మృదంగం

### సజీవ ఆశలు ఆవిరి

- 7 రోజుల ప్రయత్నాలు.. విషాదాంతం
- శుక్రవారం రాత్రంతా కొనసాగిన ఉత్కంఠ
- జీపీఆర్ టెక్నాలజీతో ఆనవాళ్ల గుర్తింపు
- 8 మంది కార్మికుల మృతదేహాల వెలికితీత?
- ఘటనా ప్రదేశంలో ఉద్విగ్న వాతావరణం
- అధికారికంగా ధ్రువీకరించని ప్రభుత్వం

సజీవ ఆశలు ఆవిరయ్యాయి. ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు మట్టిదిబ్బల కింద కలిసిపోయాయి. దాదాపు 11 రెస్క్యూ బృందాలు చేసిన ప్రయత్నాలు చివరికి విఫలమయ్యాయి. టన్నెల్‌లో కూరుకుపోయినవారి మృతదేహాలను శుక్రవారం అర్ధరాత్రిదాకా శ్రమించి బయటకు తీసిన రెస్క్యూ సిబ్బంది.. పోస్టుమార్టం కోసం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం నేడు అధికారికంగా ప్రకటించే అవకాశమున్నది. ముందుగా చిక్కుకుపోయిన కార్మికులను గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్‌తో గుర్తించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే జీపీఆర్ ద్వారా జీరో పాయింట్ వరకు చేరుకొని ఆ ప్రదేశమంతా స్కాన్ చేశారు. రిపోర్టు ఆధారంగా స్పాట్లను గుర్తించి కొత్తగూడెం నుంచి అండర్ గ్రౌండ్లో పని చేసే సింగరేణికి చెందిన అనుభవజ్ఞులైన కార్మికులను రప్పించారు. ఎన్‌డీఆర్‌ఐ, ర్యాట్ మైనర్స్ టీం, సింగరేణి బృందంతో హై లెవెల్ రెస్క్యూ ఆపరేషన్ చేసి టీబీఎం ముందు భాగంలో చిక్కుకున్నారని గుర్తించి మట్టిదిబ్బలు, బురదను తొలగించి మృతదేహాలను బయటకు తీసినట్టు తెలిసింది. శుక్రవారం రాత్రంతా ఇక్కడ ఉద్విగ్న వాతావరణం నెలకొనగా చివరికి విషాదమే మిగిలింది. › 2



### బీఆర్‌ఎస్ హయాంలోనే 12 కిలోమీటర్ల పనులు

- మేం చెప్పేది తప్పయితే ముక్కు నేలకు రాస్తాం
- నువ్వు రాజకీయాల నుంచి తప్పకుంటవా?
- మంత్రి జూపల్లికి శ్రీనివాస్‌గౌడ్ సవాల్ › 3

### మృత్యు సొరంగం..బతుకు దుర్భరం

- ఎస్‌ఎల్‌బీసీ కార్మికుల జీవితాలు దినదిన గండం
- తుప్పుపట్టిన రేకుల షెడ్డులో 150 మంది జీవనం
- ఒక్కో గదిలో 10 మంది.. 3 తంతెల రేకుల బెడ్లు
- 8 గంటల పనికి కేవలం 450 రూపాయలే కూలీ

› 2

# ముందు ఓటు.. వెనక వేటు!

సంకటంలో జంప్ జిలానీలు




- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎటువైపు ఉండాలి?
- గోడ దూకిన ఎమ్మెల్యేల్లో అంతర్మథనం
- కాంగ్రెస్‌కు ఓటేయడమంటే రాజకీయ భవితను బలిపెట్టడమేనని ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. బీఆర్‌ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10మంది ఎమ్మెల్యేల అనర్హత అంశంపై మార్చి 4న సుప్రీంకోర్టు విచారణ జరుపనున్న విషయం తెలిసిందే. మార్చి 20వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్నది. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఇరకాటంలో పడింది. ఇప్పుడిదే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అనర్హత వేటు నుంచి తప్పించుకోవటానికి ఆ 10 మంది ఎమ్మెల్యేలు నానా తంటాలు పడుతున్నారు. అందులో భాగంగానే తాము ఇంకా బీఆర్‌ఎస్ పార్టీలోనే ఉన్నామని చెప్పుకొంటూ వస్తున్నారు. కాంగ్రెస్ › 6వ పేజీలో

**మొత్తం : 119**

**ప్రస్తుత శాసనసభలో పార్టీల బలాబలాలు**



| | |
|---|---|
| కాంగ్రెస్ | 64+1 |
| బీఆర్‌ఎస్ | 38 |
| బీజేపీ | 8 |
| ఎంఐఎం | 7 |
| సీపీఐ | 1 |

★ సగటున ఒక ఎమ్మెల్సీ గెలుపునకు కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య

$$\left(\frac{119}{5+1}\right)+1=21$$

(20.83)

### ఐదో సీటు ఎవరికి?

- శాసనసభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్కంఠ
- ఐదుగురు ఎమ్మెల్సీలను ఎన్నుకోనున్న 119 మంది
- ఒక ఎమ్మెల్సీ గెలవాలంటే 21మంది ఎమ్మెల్యేలు అవసరం
- కాంగ్రెస్‌కు మూడు.. బీఆర్‌ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ గ్యారెంటీ

› 6

## నా పంట ఎండింది.. పరిహారమియ్యండి

సీఎంకు కాంగ్రెస్ నేత వీడియో విన్నపం



జనగామ రూరల్, ఫిబ్రవరి 28: సాగు నీళ్లు లేక పంట ఎండిపోయిందని.. ఇందుకు తనకు పరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుడు, రైతు నర్సయ్య.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించాడు. జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు, రైతు రెడ్డబోయిన నర్సయ్య తన కష్టాలను వీడియోలో వెల్లడించాడు. తనకు రెండున్నర ఎకరాల భూమి ఉన్నదని, రెండు నెలల క్రితం బోరు వేసినా కొద్దిగా నీరు రావడంతో పొలం నాటుపెట్టినట్టు తెలిపాడు. కానీ 15 రోజులుగా బోరు నుంచి నీరు రాకపోవడంతో పొలం ఎండిపోయిందని, ఇందుకుగాను రూ. 60 వేల నష్టం జరిగిందన్నాడు. ఎండిన పైరును జీవాలకు అమ్ముకున్నట్టు తెలిపాడు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నాడు.

**ఇప్పటికే రాలిన మట్టిపూలు 437**



### మరో ఆత్మహత్య

- సాగు...పెట్టుబడులు భారమై..
- భూపాలపల్లి జిల్లాలో అన్నదాత బలవన్మరణం › 6




తెల్లారితే ఆ ఊరిలో కరెంట్ కట్ అవుతున్నది. దాదాపు నెలన్నర నుంచీ ఇదే దుస్థితి ఎదురవుతున్నది. దీంతో కడుపుమండిన చేగుంట మండలం కర్నాల్‌పల్లి రైతులు, గ్రామస్తులు సబ్‌స్టేషన్ ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు.

# కరెంటుకు కటకటే!



## వేసవికి ముందే విద్యుత్తు సంక్షోభం?

- ఫిబ్రవరిలోనే గరిష్ఠ కరెంట్ డిమాండ్ నమోదు
- అవసరాలకు తగ్గట్టుగా సన్నద్ధం కాని ప్రభుత్వం
- అడుగంటిన భూగర్భ జలాలు, శ్రీశైలం, సాగర్
- విద్యుత్తు ఉత్పత్తిపై దృష్టిపెట్టని తెలంగాణ జెన్‌కో
- వేసవి డిమాండ్ తట్టుకోవడంపై అనుమానాలు
- భారీఎత్తున కరెంటు కోతలు తప్పవని ఆందోళన

**గరిష్ఠ విద్యుత్తు డిమాండ్‌పై పొంతనలేని లెక్కలు**

- 16,601 మెగావాట్లా? లేక 16,506 మె.వా.?
- పరస్పర విరుద్ధ ప్రకటనలపై పలు అనుమానాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో తీవ్ర విద్యుత్తు సంక్షోభం పొంచి ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఫిబ్రవరిలోనే గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదయిన నేపథ్యంలో రానున్న కాలంలో గడ్డుపరిస్థితులు తప్పేలాలేవని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు సన్నద్ధంగా లేకపోవడమే ఇందుకు కారణమని చెప్తున్నారు. రాష్ట్రంలో విద్యుత్తు అవసరాలు 308-310 మిలియన్ యూనిట్లు కాగా దీంట్లో ఇతర రాష్ట్రాల నుంచి కొంటున్నది 159 మిలియన్ యూనిట్లు. అంటే సగానికి పైగా విద్యుత్తును కొనాల్సి వస్తున్నది. వేసవి వచ్చే వరకు ప్రభుత్వం, విద్యుత్తు సంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కోతలు తప్పేలాలేవని నిపుణులు చెప్తున్నారు. కాంగ్రెస్ గత పాలనలో › 10వ పేజీలో



### ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులా?

- 420 హామీల అమలు, రేవంత్ అరాచకాలపై నిగ్గదీస్తున్న హరీశ్‌రావుపై మరో అక్రమ కేసు
- సర్కారు తీరుపై బీఆర్‌ఎస్ నేతల ఆగ్రహం › 9

### 6న క్యాబినెట్ సమావేశం!

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమీక్ష › 6
- బడ్జెట్‌పై స్పష్టత వచ్చే అవకాశం

• ఇది బీఆర్‌ఎస్ ఘనత




మరమగ్గాల వస్త్ర పరిశ్రమలో తెలంగాణకు తలమానికంగా నిలిచిన సిరిసిల్లలో రెడీమేడ్ రంగం వైపు అడుగులు పడుతున్నాయి. జిల్లాలో మహిళలు, యువతులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో రూ.175 కోట్లతో 65 ఎకరాల్లో రూపుదిద్దుకున్న అప్పారెల్ పార్కులో అంతర్జాతీయ వస్త్ర తయారీ దిగ్గజ సంస్థ 'టెక్స్‌పోర్ట్ ఇండస్ట్రీస్' రూ.75 కోట్లతో స్థాపించిన 'పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్' యూనిట్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఇందులో టీ షర్టులు, జీన్స్ ప్యాంట్ల తయారీతో 2 వేల మందికి ఉపాధి లభించనున్నది.

• ఇది కాంగ్రెస్‌తో వెత




జగిత్యాల జిల్లా సారంగాపూర్, బీర్పూర్, ధర్మపురి మండలాల్లో దాదాపు 50 వేల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో గత కేసీఆర్ ప్రభుత్వం బీర్పూర్ మండలంలో రూ.136 కోట్లతో రోళ్లవాగు ప్రాజెక్టును 95 శాతం పూర్తి చేసింది. దీనికి షెటర్లు బిగించేందుకు అటవీశాఖ అనుమతి సాధించలేక 15 నెలలుగా కాంగ్రెస్ సర్కారు చేష్టలుడిగి చూస్తున్నది. ఫలితంగా తూము నుంచి ఎస్సారెస్పీ నీరు వృథాగా పోతూ రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది.


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 64 | 85 | 155 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 107 | 177 |

Conditions Apply.
Issued in the interest of consumers

## కోరంటి దవాఖానకు ఫీవర్

- హాస్పిటల్‌ను వేధిస్తున్న వైద్యుల కొరత
- సీనియర్ రెసిడెంట్లు, పీజీ విద్యార్థులే దిక్కు
- ఏడాది నుంచి ఖాళీగా ప్రొఫెసర్ పోస్టులు
- ప్రశ్నార్థకంగా మారిన ప్రజా వైద్యం, విద్య




› 10

## రేవంత్‌కు చెక్ పెట్టేందుకేనా?

- మీనాక్షి నటరాజన్ నియామకంపై తీవ్ర చర్చ
- సీఎం పనితీరుపై అధిష్ఠానానికి ఫిర్యాదులు
- ప్రభుత్వంలో, పార్టీలో ఒంటెత్తు పోకడలపై సీనియర్ల గుర్రు › 6
- ఇప్పటికే రేవంత్‌రెడ్డిని దూరం పెట్టిన రాహుల్
- కట్టడి చేసేందుకే ఆమెను పంపారా?



## దర్జాగా దారిదోపిడీ

- టోల్‌చార్జీ పేరిట అక్రమ వసూలు
- మానేరు వాగుపై ప్రైవేట్ వ్యక్తుల దందా
- మంత్రి ఇలాకాలో వసూల్‌రాజాలు
- మండిపడుతున్న వాహనదారులు › 6

## దేవుడా.. కాపాడు!



హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారు ఆర్తనాదాలు › 7

- ఆలయ ట్రస్టులు విరాళాలు ఇవ్వాలంటూ అభ్యర్థన
- ప్రభుత్వాన్ని నడిపలేక సుఖ్‌విందర్ సింగ్ సుఖు దిక్కులు
- సంక్షేమ పథకాలను కొనసాగించడానికేనని వివరణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్న ప్రతిపక్షాలు